గౌతమి తీరం

4వ పేజి

# నాణ్యమైన కంటి పరీక్షలు నేడు అవసరం



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మన రాజ్‌కుమార్

రాజమండ్రి, జూలై 2 (గౌతమీ తీరమ్):కంటిచూపు విషయంలో బాల్యం నుండి తగిన శ్రద్ధ చూపించని పక్షంలో అవి దీర్ఘకాలిక వ్యాధిగా పరిణమించే ప్రమాదం వుందని డాక్టర్ కె.మాధవి హెచ్చరించారు. కనీసం ఏడాదికి ఒక్కసారైనా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని చెబుతూ, నాణ్యతా ప్రమాణాలు, నైపుణ్యం కలిగిన వైద్యుల వద్ద ఈ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఏలేశ్వరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని శస్త్రచికిత్సలు అవసరమైన 78 మందికి రెండు దఫాలు ఆపరేషన్లు నిర్వహించి, ఆదివారం మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వస్త్రవ్యాపారి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మన రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ సర్వసాధారణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో, గౌతమీ నేత్రాలయం కంటి రోగులను ఏజెన్సీ నుండి రప్పించి వారికి శ్రద్ధ వహించి భోజన, వసతి సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించడం అసాధారణమైన విషయమని అన్నారు. రోగుల పట్ల ఆప్యాయత, ప్రేమ కలిగి ఉండడంతో నాణ్యతా ప్రమాణాలు, నైపుణ్యం కలిగిన వారే ఇలాంటి శిబిరాలు నిర్వహించాలని సూచించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.మధు, కోశాధికారి ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Eleru Vartha



వెంగమాంద ఇంజనీరింగ్ కంపెనీచే ఏలేశ్వరంలో ఏర్పాటు చేయబడ్డ ఉచిత కంటి వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు